క్లుప్తంగా

ప్రభుత్వ పాఠశాలకు ప్రింటర్ బహూకరణ



ప్రింటర్ అందజేస్తున్న ఉపాధ్యాయుడు రామారావు

చిలుకూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆ పాఠశాల భౌతికశాస్త్రం ఉపాధ్యాయుడు, రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు కందిబండ రామారావు సోమవారం రూ.20 వేల విలువైన ప్రింటర్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ రఫీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపు ఎమ్మెల్యే ఇంటి ముట్టడి

హుజూర్‌నగర్ : పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని మాయమాటలు చెప్పి ఇవ్వకుండా మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈనెల 23న హుజూర్‌నగర్ ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించనున్నట్లు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పత్తిపాటి విజయ్ తెలిపారు. సోమవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా పేద ప్రజలకు డబుల్ బెడ్ ఇళ్లు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటి రవి, కె.నాగేంద్ర చారి పాల్గొన్నారు.

గద్దర్ సంస్మరణ సభను విజయవంతం చేయాలి

నేరేడుచర్ల : సూర్యాపేటలో ఈనెల 22వ తేదీన నిర్వహించే ప్రజా యుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభను విజయవంతం చేయాలని సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా హుజూర్‌నగర్ నియోజకవర్గ కన్వీనర్ వాస పల్లయ్య సోమవారం ఒక ప్రకటనలో కోరారు. సంస్మరణ సభకు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

బోనమెత్తిన గరిడేపల్లి



గ్రామస్తులతో కలిసి బోనం ఎత్తుకొని ఆలయానికి వెళ్తున్న ఎంపీపీ సుజాత

గరిడేపల్లి : మండల కేంద్రంలో బోనాలు (ముత్యాలమ్మ) పండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకొని ప్రదర్శనగా వెళ్లి ముత్యాలమ్మకు నైవేద్యంగా సమర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుజాతాశ్రీనివాస్‌గౌడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం స్వప్న వెంకట్‌రెడ్డి, సర్పంచ్ సీతారాంరెడ్డి, ఉప సర్పంచ్ సైదాబీ రాజ మహ్మద్, భక్తులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం తగదు

హుజూర్‌నగర్‌రూరల్ : గృహలక్ష్మి పథకానికి లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం తగదని సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని అమరవరంలో సీపీఎం గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. గృహలక్ష్మి పథకం దరఖాస్తులపై పారదర్శకంగా సర్వే నిర్వహించి అర్హులను ఎంపిక చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ ఖాసీం, కదిర రామనర్సమ్మ, షేక్‌సైదా, బుద్ధి బాలసైదులు, సీతారాములు, బాలసైదులు, అరవింద్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు పేరెంట్స్ సమావేశం

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం పేరెంట్స్ సమావేశం నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ మన్నెం సోమయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

శ్రీఅన్నమయ్య జన మండలి సభ్యులకు అభినందన

హుజూర్‌నగర్ : శ్రావణమాసం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భక్తి భజన ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో యాదాద్రిలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో ఏర్పాటు చేసిన అఖండ హరినామ సంకీర్తనలో పట్టణానికి చెందిన శ్రీ అన్నమయ్య భజన మండలి బృందం సభ్యులు పాల్గొని దాదాపు 120 కీర్తనలు ఆలపించారు. దీంతో సోమవారం వారిని పరిషత్ వ్యవస్థాపకుడు శివప్రసాద్ సుధారాణి దంపతులు అభినందించారు. కార్యక్రమంలో భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

ధ్రువపత్రాలు అందజేయాలి

మోతె : గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న వారు ఇంటి ఖాళీ స్థలానికి సంబంధించిన ధ్రువ పత్రాలను గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని తహసీల్దార్ ప్రకాష్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గురుకులంలో స్పాట్ అడ్మిషన్స్

చివ్వెంల(సూర్యాపేట) : మండల పరిధిలోని ఐలాపురం గ్రామ శివారులోని ఎస్టీ బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్‌లో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్స్ భర్తీ చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.మంజుల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్ఈసీ, సీఈసీ కోర్సుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు 22న స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

అడుగంటిన భూగర్భజలాలు

ఎండిపోతున్న వరి పొలాలు

- కోదాడ డివిజన్‌లో బోర్లు, బావుల కింద 61 వేల ఎకరాల్లో వరి సాగు
- నీరందక ఇబ్బందులు పడుతున్న రైతులు
- విడతల వారీగానైనా సాగర్ నీరు విడుదల చేయాలని వేడుకోలు



కోదాడ పరిధిలోని రామలక్ష్మీపురంలో బావిలో అడుగంటిన నీరు



రామలక్ష్మీపురం పరిధిలో ఎండిపోయిన పొలం

కోదాడరూరల్ : వరుణుడిపై భారం వేసి కోదాడ డివిజన్ పరిధిలో బావులు, బోర్ల కింద రైతులు వరి సాగు చేపట్టారు. కానీ పంటకు నీరందక ఆందోళన చెందుతున్నారు. డివిజన్‌లో 80 శాతం వరకు సాగర్ నీటిపై ఆధారపడి వరి సాగు చేస్తారు. ఇక ఈ సీజన్‌కి సంబంధించి జూలై, ఆగస్టు నెలల్లో సాగర్ ఎడమ కాలువ నుంచి నీటి విడుదలపై ప్రభుత్వం ఎలాంటి ప్రకటన విడుదల చేయకపోయినా రైతులు బావులు, బోర్ల కింద వరిసాగు చేశారు. నాట్ల సమయంలో అడపదడప వచ్చిన వర్షాలతో పాటు ముందు వర్షాలు కురిసి సాగర్ నిండకపోదా అనే అంచనాకు మించి వరి సాగు చేపట్టారు. కానీ గత 20 రోజులుగా వర్షాలు లేకపోవడంతో పంటలకు నీరందక పంటలు ఎండిపోతుండటంతో రైతులు అల్లాడుతున్నారు. రైతులు అందరూ ఒకే సమయంలో మోటార్లు ఆన్ చేస్తుండటంతో బావులు, బోర్లలో నీరు అడుగంటి మోటార్లకు నీరందని పరిస్థితి నెలకొంది. రెండు గంటల్లోనే 30 నుంచి 60 అడుగుల లోతులో ఉన్న బావుల్లో నీరు మోటార్లకు అందకుండా పోతున్నాయని రైతులు అంటున్నారు. అదేవిధంగా రెండు నుంచి మూడు ఇంచుల నీరు పోసిన బోర్లు కూడా ఇంచుకు పడిపోయాయని అంటున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే సాగు చేసిన పంటలో మూప్పై శాతం పంటకు నీరు అందక ఎండిపోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

50 శాతం మాత్రమే సాగు..

కోదాడ డివిజన్‌లోని ఆరు మండలాల్లో సాధారణ వరి సాగు లక్ష 29 వేల ఎకరాలు కాగా ఇప్పటివరకు సుమారు 61వేల ఎకరాలు వరకు సాగైనట్లు అధికారులు చెబుతున్నారు. అయితే రైతులు బావులు, బోర్ల కింద సాగు చేసిన పంటలకు నీరందే విధంగా సాగర్ నీటిని విడుదల చేయాలని కోరుతున్నారు. నెలలో నాలుగుసార్లు సాగర్ నీటిని విడుదల చేసిన మేజర్, మైనర్ కాల్వల ద్వారా బావులు, బోర్లకు నీరంది భూగర్భ జలాలు పెరుగుతాయని రైతులు అంటున్నారు.

సాగర్ నీరు విడుదల చేయాలి



“సాగర్ నీటిని విడుదల చేసి ఆయకట్టులో వరి సాగు చేసిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. బావులు, బోర్ల కింద నీరందక పంటలు ఎండిపోతున్నాయి. సాగర్ నీటిని విడుదల చేయడం ద్వారా ఆయకట్టులో భూగర్భజలాలు పెరుగుతాయి.

– అన్నెం పాపిరెడ్డి, రైతు, రామలక్ష్మీపురం

నీరందక ఇబ్బందులు పడుతున్నాం



“నాకున్న 8 ఎకరాలతో పాటు 20 ఎకరాలు కౌలుకి తీసుకొని బావులు, బోర్ల సహాయంతో వరి సాగు చేపట్టాను. వర్షాలు లేక, సాగర్ నీరు రాక 7 ఎకరాల్లో పంటకు బావుల నుంచి నీరందక ఇబ్బందులు పడుతున్నాను. పరిస్థితి ఇలాగే కొనసాగితే రైతులకు ఇబ్బందులు తప్పవు.

– ధరావత్ బాబ్జీ, మంగళితండా

ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధిని కొనసాగిస్తాం

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధిని కొనసాగిస్తామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ హుజూర్‌నగర్ అసెంబ్లీ టికెట్‌ను తనకు కేటాయిస్తూ సోమవారం సీఎం కేసీఆర్ ప్రకటన చేసిన సందర్భంగా ఆయన సాక్షితో మాట్లాడారు. రెండవసారి తనకు టికెట్ ఇచ్చిన సీఎం కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటానని, సీఎం ఇచ్చిన బాధ్యతను ఖచ్చితంగా నెరవేరుస్తానని చెప్పారు. ప్రజల ఆశీర్వాదమే మళ్లీ తనకు టికెట్ ఇప్పించిందని, ఈ జన్మంతా నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు అంకితం చేస్తామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు తనకు ఉన్న బంధం పేగు బంధం కన్నా గొప్పదని పేర్కొన్నారు. ప్రజలు చూపించిన ఆదరణ, అభిమానమే తనను ఈ స్థాయికి తీసుకొచ్చిందని, ఎమ్మెల్యేగా నాలుగేళ్ల నేను పడ్డ శ్రమకు ప్రజల అండతో సీఎం కేసీఆర్ ఆశీర్వదించారన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలన్నారు.

మరోసారి ప్రజలకు సేవ చేసే అవకాశం

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ : కోదాడ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదమే తనకు రెండవసారి బీఆర్‌ఎస్ పార్టీ టికెట్ వచ్చేలా చేసిందని, వారికి జన్మంత రుణపడి ఉంటానని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా సోమవారం సీఎం కేసీఆర్ తన పేరు ప్రకటించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. నియోజవర్గ అభివృద్ధికి తాను పడిన శ్రమను గుర్తించిన సీఎం కేసీఆర్ మరోసారి నియోజకవర్గ ప్రజలకు సేవచేసే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలి పారు. వచ్చే ఎన్నికల్లో కోదాడ నుంచి బీఆర్‌ఎస్ అభ్యర్థిగా తాను ఘన విజయం సాధించేలా నాయకులు, కార్యకర్తలు సమష్టి కృషి చేయాలని, కోదాడ గెలుపును కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి



సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రవీందర్‌రెడ్డి

గరిడేపల్లి : నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి రణబోతు రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పలు పాఠశాలల్లో ఆ సంఘం సభ్యత్వ నమోదును ప్రారంభించి మాట్లాడారు. ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, కస్తూరిబాగాంధీ పాఠశాలలో బోధన, బోధనేతర సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బసవ కోటేశ్వర్‌రావు, మండల అధ్యక్షుడు ఎలక సైదిరెడ్డి, కొణతం వెంకట్‌రెడ్డి, మన్మథరెడ్డి, రేఖ, నర్సయ్య, అందే, లక్ష్మీనారాయణ, శ్రీనువాస్, శేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మెగా లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలి

- సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్



మాట్లాడుతున్న న్యాయమూర్తులు శ్యాంకుమార్, మారుతీప్రసాద్

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ కోర్టులో సెప్టెంబర్ 9వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ అన్నారు. లోక్ అదాలత్ నిర్వహణపై సోమవారం స్థానిక న్యాయ స్థానంలో న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసుల పెండింగ్ భారాన్ని తగ్గించడానికి కేసులు రాజీ అయ్యే విధంగా న్యాయవాదులు, ప్రాసిక్యూషన్ తరపున పోలీసులు, ప్రభుత్వ న్యాయవాదులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. గతంలో మాదిరిగానే కేసుల రాజీలో హుజూర్‌నగర్‌ను ప్రథమ స్థానంలో నిలపాలని పేర్కొన్నారు. జూనియర్ సివిల్ జడ్జి మారుతీప్రసాద్ మాట్లాడుతూ రాజీ పడదగిన అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ దావాలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు కేసులు, కుటుంబ వివాదాల కేసులు లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవచ్చని చెప్పారు. అనంతరం పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లపై ఉన్న కేసులు, పీడీఎస్ బియ్యం తరలింపు కేసులు, డ్రంకెన్ డ్రైవ్ కేసులను కూడా లోక్‌అదాలత్‌లో పరిగణలోకి తీసుకోవాలని కోరారు. ఈవిషయాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లి వారి సూచనలు పాటిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

స్వీపర్లు, స్కావెంజర్లకు కనీస వేతనాలు ఇవ్వాలి



ఎంఈఓకు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు, పాఠశాల సిబ్బంది

మఠంపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో దశాబ్దాలుగా పనిచేస్తున్న స్వీపర్లు, స్కావెంజర్లకు ప్రభుత్వం కనీస వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ కార్యాలయం ఎదుట స్వీపర్లు, స్కావెంజర్లతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో స్వీపర్లు, స్కావెంజర్లకు నెలకు ఒక రూ.1000 చొప్పున స్కూల్ గ్రాంటులో జీతాలు చెల్లించిందని, కానీ మూడేళ్లుగా వేతనాలు చెల్లించడం లేదన్నారు. పాఠశాలల ఉపాధ్యాయులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు సానుభూతితో చెల్లించే కొద్దిపాటి వేతనాలతో కాలం వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యకం చేశారు. ప్రస్తుతం పెరిగిన నిత్యావసరాల ధరలతో జీవనం గడవడం కష్టతరంగా మారిందని ఇప్పటికైనా ప్రభుత్వం స్వీపర్లు, స్కావెంజర్లకు కనీస వేతనం రూ.10,600 చెల్లించాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంఈఓకు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్ రన్మియా, యూనియన్ నాయకులు కుమారి, లాల్‌సాబ్, కోటి, భవాని, రెడ్యా, సాలమ్మ, యశోద, మీరాబీ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

చేతికందని ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

సాక్షి ఎఫెక్ట్..



ముకుందాపురంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎత్తులో ఏర్పాటు చేస్తున్న విద్యుత్ సిబ్బంది

మునగాల : మండలంలోని ముకుందాపురంలో రహదారి పక్కన గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తక్కువ ఎత్తులో చేతికి అందేవిధంగా ప్రమాదకరంగా ఉండడంతో సోమవారం సాక్షి దినపత్రికలో 'ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్' అనే శీర్షికతో కథనం ప్రచురించడంతో విద్యుత్ శాఖ సిబ్బంది స్పందించింది. సోమవారం సంబంధిత శాఖ ఏడీఏ, ఏఈ, లైన్‌మెన్, హెల్పర్ గ్రామానికి చేరుకొని ట్రాన్స్‌ఫార్మర్‌ను చేతికందని ఎత్తులో ఏర్పాటు చేశారు. సమస్యను వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కార మార్గం చూపిన సాక్షి దినపత్రిక యాజమాన్యానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

వైభవోపేతం.. నృసింహుని కల్యాణం



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మి, చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనృసింహస్వామి నిత్య కల్యాణాన్ని సోమవారం అర్చకులు వేదమంత్రాలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాతసేవ, నిత్యహోమం, మూలవిరాట్ స్వామికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అదేవిధంగా స్వామి, అమ్మవార్లకు అష్టోత్తర, సహస్ర కుంకుమార్చనలు గావించారు. కల్యాణతంతులో భాగంగా స్వామి, అమ్మవార్లను నతన పట్టు వస్త్రాలతో వధూవరులుగా అలంకరించి ఎదుర్కోళ్ల మహోత్సవ సంవాదం చేపట్టారు. అనంతరం విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, పంచగవ్యప్రాశన, రుత్విగ్వరణం, మధుపర్క పూజ, మాంగల్యధారణ నిర్వహించారు. అదేవిధంగా శివాలయంలో శ్రీపార్వతీరామలింగేశ్వరస్వామికి మహాన్యాసపూర్వక ఏకాదశ మహారుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈవో నవీన్, అర్చకులు కృష్ణమాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణాచార్యులు, బ్రహ్మాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఆంజనేయాచార్యులు, ఆలయ ఇన్‌స్పెక్టర్ శేషగిరిరావు, భక్తులు పాల్గొన్నారు.

కళాభారతి మంజూరుపై హర్షం

సూర్యాపేటటౌన్ : రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కోరిక మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో రూ.25కోట్లతో కళాభారతి ఆడిటోరియం మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్టు విజయభాను కళా సమితి గౌరవ అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో విజయభాను కళా సమితి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డిల ఫ్లెక్సీలకు పాలాభిషేకం నిర్వహించారు. అధ్యక్షుడు గిలకత్తుల పుల్లయ్య, బాల కేంద్రం సూపరింటెండెంట్ బండి రాధా కృష్ణారెడ్డి, గుండా రమేష్, వెంకటేశ్వర్లు, హమీద్ ఖాన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టికెట్ల కేటాయింపుపై బీఆర్‌ఎస్ సంబరాలు



హుజూర్‌నగర్‌లో సంబరాలు జరుపుకుంటున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు



నడిగూడెంలో సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, నాయకులు



చిలుకూరులో..

హుజూర్‌నగర్ : బీఆర్‌ఎస్ పార్టీ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పేరును సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల పట్టణంలో ఆ పార్టీ నాయకులు సోమవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథ్ రెడ్డి, నాయకులు అట్లూరి హరిబాబు, అమర్‌గౌడ్, దొంతిరెడ్డి పద్మ, గూండ ఫణికుమారి, కొమ్ము శ్రీను, జక్కుల శంబయ్య, ఎం.రాంగోపి, యడ్ల విజయ్, ప్రదీప్‌గౌడ్, చంటి, నగేష్ రాథోడ్, చెవుల కవిత, దీప, శ్రీనివాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : బీఆర్‌ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బొల్లం మల్లయ్యయాదవ్‌కు రెండోసారి టికెట్ ప్రకటించడం పట్ల మండలంలోని కూచిపూడిలో ఎంపీటీసీ శంకరశెట్టి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ సంబరాలు జరుపుకున్నారు. బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. గ్రామ శాఖ అధ్యక్షుడు అబ్దుల్‌నబీ, మాజీ సర్పంచ్ బాబురావు, నాంచారయ్య, మిర్యాల రామారావు, సైదులు, దశరథ, సన్నేసాహెబ్, బాబు, చంద్రయ్య, మీరా, మస్తాన్, సైదా, రంగారావు, రాముడు ఉన్నారు.

నడిగూడెం : కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థిగా బొల్లం మల్లయ్యయాదవ్ పేరును ప్రకటించడం పట్ల సోమవారం మండల కేంద్రంతో పాటు వల్లాపురం, సిరిపురం తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, నాయకులు ఎండీ.జలీల్, ఎస్‌కె.ఖలీల్, భోనగిరి ఉపేందర్, వట్టికూటి చంద్రయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిలుకూరు : బీఆర్‌ఎస్ పార్టీ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థిగా బొల్లం మల్లయ్యయాదవ్ పేరును ప్రకటించడం పట్ల సోమవారం మండల కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బెల్లంకొండ రమణ నాగయ్య, పీఏసీఎస్ చైర్మన్ అలసగాని జనార్దన్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్, మాజీ ఎంపీటీసీ కొండ అన్నపూర్ణ, కస్తూరి సైదులు, పాషా, నాగేశ్వరరావు, లింగరాజు, శ్రీనివాస్, రాజు, వీరబాబు, పాల్గొన్నారు.

నేరేడుచర్ల : బీఆర్‌ఎస్ పార్టీ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా శానంపూడి సైదిరెడ్డిని ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం నేరేడుచర్లలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ లకుమళ్ల జ్యోతి, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, నాయకులు సత్యనారాయణరెడ్డి, సుందరయ్య, నాగరాజు, ఇందూజ, నాగార్జున, రాజేష్, లూకాస్, రాములు, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

మోతె : కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు రెండవసారి కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ అధికారికంగా ప్రకటించడం పట్ల సోమవారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శీలం సైదులు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు పంపిణీ చేశారు.



కోదాడరూరల్ : కూచిపూడిలో..



నేరేడుచర్ల : సంబరాలు జరుపుకుంటున్న బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

నేటి నుంచి మండల స్థాయి క్రీడలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓలు

హుజూర్‌నగర్ : నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం నుంచి ఈనెల 30 వరకు మండల స్థాయి క్రీడలు నిర్వహించనున్నట్లు ఎంఈఓలు సైదానాయక్, ఛత్రునాయక్ తెలిపారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని క్యాంప్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పాఠశాలల క్రీడల సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. మండలాల్లో క్రీడలు నిర్వహించి డివిజన్ స్థాయి క్రీడాకారులను ఎంపిక చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ ఇన్‌చార్జ్‌లు, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ వార్షికోత్సవం



పూజలు చేస్తున్న భక్తులు

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెంలో శ్రీపార్వతి సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయంలోని భక్తాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ జరిగి ఆరేళ్లు పూర్తైన సందర్భంగా 7వ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు రాయపోలు శ్రీరామయ్యశర్మ, ఉపేందర్‌శర్మ, రాజశేఖర్‌శర్మలు వేద మంత్రోత్సవాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ ఉపాధ్యక్షుడు కీత శ్రీనివాస్ దంపతులు, చంద్రయ్య, అంజయ్య, సైదయ్య, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

దళితబంధు అర్హులకే కేటాయించాలని వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న వెంకటేశ్వర్లు

మునగాల : మండలంలోని తాడువాయిలో దళితబంధు పథకాన్ని అర్హులైన దళితులకే కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు కోరారు. ఈమేరకు సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడువాయి గ్రామానికి 7 యూనిట్లు మంజూరు కాగా స్థానిక అధికార పార్టీ నాయకులు అర్హత లేనివారికి మంజూరు చేయించారని ఆరోపించారు. దళిత కాలనీలో వికలాంగులు, నిరుపేద కుటుంబాలుగా ఉండి అన్ని అర్హతలు ఉన్న వారికి కాకుండా అంగబలం, రాజకీయ అండదండలు ఉన్నవారికి కల్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ పూర్తి విచారణ జరిపి అర్హులైన వారికి మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు.

వ్యవసాయ రక్షక దుస్తులపై అవగాహన

గరిడేపల్లి : వ్యవసాయ రక్షక దుస్తులపై హైదరాబాద్‌కు చెందిన సామాజిక విజ్ఞాన కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులు సోమవారం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రదర్శన నిర్వహించారు. గ్రామీణులు ఎరువు వేసేటప్పుడు ఎలాంటి దుస్తులు వేసుకోవాలి, ఆ దుస్తులు శరీరాన్ని ఎలా కాపాడుతాయి అనేదానిపై వివరించారు. తలకు పాత టవల్, పాత దుస్తులు కట్టుకోవాలని సూచించారు. చెమట పీల్చే తత్వం ఉండి, పటుత్వం గల గ్లౌజులు, మాస్క్, కాళ్లకు చెప్పులు లేదా బూట్లు ధరించాలని విద్యార్థులు సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు దుర్గమ్మ, రేణుక, పద్మ, సుక్కమ్మ, మహేష్, రాజు, నగేష్, శ్రీను, సైదమ్మ, విద్యార్థులు శ్వేత, సింధూజ, అక్షిత, మధుమిత, పుష్ప, స్నేహ, హర్షిత ఉన్నారు.

ముదిరాజ్‌లను బీసీ 'ఏ' లో చేర్చాలి



ముదిరాజ్ ప్లీనరీ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : ముదిరాజ్‌లను బీసీ డి నుంచి బీసీ ఏ లో చేర్చాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాస్ కోరారు. సోమవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన ముదిరాజ్‌ల సమావేశంలో ముదిరాజ్ ప్లీనరీ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలన్నారు. జనాభా ప్రకారం రాష్ట్రంలో ముదిరాజ్‌లకు 25 ఎమ్మెల్యే సీట్లు కోరే అవకాశం ఉందని చెప్పారు. సమావేశంలో ఆ సంఘ జిల్లా, రాష్ట్ర, నాయకులు యాదగిరి, అచ్చమ్మ, రేణుక, రామకృష్ణ, బి.శ్రీను, ఠాగూర్, సత్యనారాయణ, మట్టయ్య, నాగమణి తదితరులు పాల్గొన్నారు.